



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




భార్య భర్తలను కలిపిన జాతీయ లోక్ అదాలత్.... విజయవాడ నాలుగవ అదనపు మేజిస్ట్రేట్ కోర్టులో లోక్ అదాలత్ అవార్డును అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ జి నరేంద్ర గారు
**-వార్తా ప్రభ, విజయవాడ**

సంపుటి : 23 | సంచిక : 178 ది. 17-09-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల: రూ. 1/-

## గ్రీన్ ఎనర్జీ విప్లవం రాబోతోంది- గ్రీన్ ఎనర్జీ విప్లవానికి భారతదేశం నాయకత్వం వహించాలి

**- క్లీన్ ఎనర్జీ కోసం గ్లోబల్ యూనివర్శిటీని ఏపీలో ఏర్పాటు చేస్తాం- ప్రధాని మోడీ పాల్గొన్న గుజరాత్ సమ్మిట్ లో సిఎం చంద్రబాబు నాయుడు**





**గాంధీనగర్/విజయవాడ,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 4వ గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ సెక్టార్ పై రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు, పెట్టుబడులకు ఆహ్వానంపై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకువచ్చే నూతన విధానాల గురించి పారిశ్రామిక వేత్తలకు వివరించారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. ఈ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...."2030 నాటికి 72.60 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉంది. అదే సంవత్సరం నాటికి మన దేశం 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సాధిస్తుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం వల్ల ఉద్యోగ, ఉపాధి కల్పన, తక్కువ ధరకే విద్యుత్ అందుబాటులోకి రావడం, పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుంది. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ అండ్ గ్రీన్ హైడ్రోజన్‌లో రాష్ట్రం విస్తారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌తో పాటు పన్ను మినహాయింపులు, రాయితీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సులభమైన నిబంధనలతో ఏపీ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంది. ఈ అనుకూల వాతావరణాన్ని ప్రపంచస్థాయి పెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు. "పునరుత్పాదక ఇంధనంలో ప్రపంచ అత్యుత్తమ పద్ధతులను అవలంబించడం, ఆర్ అండ్ డి, సాంకేతికతను వినియోగించుకోవడం, నాలెడ్జ్ ను షేర్ చేసుకోవడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి క్లీన్ ఎనర్జీ, సర్క్యులర్ ఎకానమీ కోసం గ్లోబల్ యూనివర్శిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నాం. . ఎలక్ట్రిక్ వాహనాల కోసం 500 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీలో ఇప్పటి వరకు 4335.28 మెగావాట్ల సోలార్, 4083.57 మెగావాట్ల పవన విద్యుత్, 443 మెగావాట్ల బయో ఎనర్జీ, 36 మెగావాట్ల వేస్ట్ టు ఎనర్జీ ఉత్పత్తి ఉంది. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో దాదాపు 4,000 మెగావాట్ల సోలార్ పవర్ పార్కులను ఏర్పాటు చేశాం. ప్రకాశం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లాలో మరో 2,700 మెగావాట్ల సోలార్ సామర్థ్యం పార్కులు రానున్నాయి'' అని సీఎం తెలిపారు."ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఏపీలో 10 లక్షల ఇళ్లలో రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ని లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ప్రభుత్వ భవనాలను కూడా సోలార్ విద్యుత్ కేంద్రాలుగా మారుస్తాం. గతంలో పీపీపీ విధానం అమలు చేశాం. ఇప్పుడు పీ4 విధానాన్ని పరిచయం చేస్తున్నాను. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్. పునరుత్పాదక శక్తిలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని నేను కోరుకుంటున్నాను. రాష్ట్రంలో కొత్తగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024ను తీసుకువస్తాం. ఈ పాలసీ ముసాయిదా కింద ప్రతిపాదించబడిన ప్రోత్సాహకాలను వివరిస్తూ, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది" అని ముఖ్యమంత్రి అన్నారు.'ప్రభుత్వం పవన విద్యుత్ ప్రాజెక్టులు, టర్బైన్ తయారీదారుల అభివృద్ధికి కీలకమైన ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఆర్‌ఈ పరికరాల తయారీకి, ఆర్‌ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల అభివృద్ధిని ప్రోత్సహించడానికి ట్రాన్స్‌మిషన్, వీలింగ్ ఛార్జీలను మాఫీ చేస్తుంది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి వాటికి వడ్డీ రాయితీలను అందిస్తుంది. ఆర్‌ఈ పరికరాల తయారీదారులకు ఉత్పత్తి ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. తదుపరి విప్లవం గ్రీన్ ఎనర్జీ విప్లవం. దీన్ని భారత దేశం అందిపుచ్చుకోవాలి" అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అనంతపురంలో సోలార్ పార్కుల ఏర్పాటుకు గాను ఆంధ్రప్రదేశ్ తరపున ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ కె.విజయానంద్ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నుండి అవార్డును అందుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇతర ఇంధన శాఖ అధికారులు పాల్గొన్నారు. సదస్సుకు వచ్చిన జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. రెన్యువబుల్ ఎనర్జీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు పారిశ్రామిక వేత్తలకు వివరించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది

## ఎదిగేకొలది ఒదిగి ఉండే నాయకులు కేంద్ర మంత్రి భూపతిరాజు

**-బొప్పరాజు వెంకటేశ్వర్లు**



**సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ జనతా పార్టీలో సాధరణ సభ్యునిగా ప్రస్థానం మొదలుపెట్టి, కష్టపడి, నీతి, నిజాయితీ, నమ్మకం, నిబద్ధత, అంచెలంచెలుగా ఎదిగి, ఎదిగేకొద్ది ఒదిగి ఉండే మంచి మనసున్న భూపతిరాజు శ్రీనివాస వర్మ,కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రివర్యులు కేంద్ర మంత్రివర్యులుగా భాద్యతలు తీసుకున్నందుకు వారిని విజయవాడలో పార్టీ కార్యాలయంలో సోమవారం కలసి ఏపీ జేఏసీ అమరావతి (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జేఏసీ) తరుపున వివిధ అనుబంద సంఘాలతో కలసి ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, కోశాధికారి కనపర్తి సంగీతరావు ఆద్వర్యంలో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ కేంధ్రమంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాసవర్మకి ఉద్యోగులన్నా, ఉద్యోగ సంఘాలు అన్నా ప్రత్యేకమైన అభిమానమని, ప్రజలు మన్ననలు పొందిన మంత్రివర్యాలు ప్రజాశేవలో మంచి పేరుతెచ్చుకోవాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ సన్మానం కార్యక్రమంలో రెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్ర నాయకత్వం, ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య మరియు వారి కార్యవర్గ సభ్యులు, పి.ఆర్.ఇంజనీర్సు అసోషియేషన్ అద్యక్షులు కె.సంగీతరావు మరియు వారి కార్యవర్గ సభ్యులు,ఏపీ పోలీస్ ఆఫీసర్సు అసోషియేషన్ అధ్యక్షులు జనుకులశ్రీనివారావు మరియు వారి కార్యవర్గ సభ్యులు, ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం స్టేట్ చైర్ పర్సన్ పారేలక్ష్మి, సెక్రటరీ జెనరల్ పొన్నూరు విజయలక్ష్మి,ఏపీ ప్రభుత్వ నాల్గవ తరగతి ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యస్.మల్లేశ్వరరావు మరియు కార్యవర్గ సభ్యులు, మున్సిఫల్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోషియేషన్ నాయకులు నాగేశ్వరరావు మరియు కార్యవర్గ సభ్యులు,గవర్నమెంట్ రిటైర్డు ఎంప్లాయీస్ అసోషియేషన్ నాయకులు పుల్లయ్యమరియు కార్యవర్గ సభ్యులు, డి.యల్.పి.ఓ , డి పి ఓ ల రాష్ట్ర అసోషియేషన్ అధ్యక్షులు కె.పి.చంధ్రశేఖర్ మరియు కార్యవర్గ సభ్యులు,గ్రామవర్డుసచివాలయఉద్యోగుల సంక్షేమ సంస్ద రాష్ట్ర అధ్యక్షులు వి.అర్లయ్య, లేభర్ ఆఫీసర్సు అసోషియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి బి.కిశోర్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యులు,కాంట్రాక్టు, ఔట్ సోర్శింగు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి జి.అనుపమ,ఏపీ విఆర్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య, సిటిజేఏసి నాయకులు మందపాటి శంకరరావు,సురేంధ్ర, యస్టీఆర్ జిల్లా రెవిన్యూసర్వీసెస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బత్తిన రామకృష్ట తో పాటు తధితరులు అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొని కేంధ్రమంత్రివర్యాలను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## 2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నాం

■ గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సమగ్ర ఇంధన విధానాన్ని అభివృద్ధి చేస్తున్నాం ■ తెలంగాణ సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి వివిధ రంగాల్లోని పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలను హైదరాబాద్ కు ఆహ్వానిస్తున్నాం ■ ప్రపంచ 4వ పునరుత్పాదక విద్యుత్తు పెట్టుబడిదారుల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**గాంధీ నగర్/హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** 2035 నాటికి తెలంగాణ రాష్ట్రం 40,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీ నగర్ లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్లో సోమవారం ప్రధానమంత్రి మోడీ అధ్యక్షతన ప్రారంభమైన నాలుగవ ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సమ్మేళనం, ఎగ్జిబిషన్ సందర్భంగా ఏర్పాటైన సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో ఆర్థిక, సామాజిక శ్రేయస్సుకు రిలయబుల్ ఎనర్జీ పునాది లాంటిది అని పేర్కొన్నారు. భారత దేశం 500 గిగా వాట్ల గ్రీన్ పవర్ ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ డైనమిక్ ఆర్థిక వ్యవస్థ, ఐటీ, ఫార్మసిటికల్స్ తయారీ వంటి అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలతో ఈ పరివర్తనకు తెలంగాణ ప్రభుత్వం నాయకత్వం వహించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పెరుగుతున్న ఇంధన అవసరాలను సమతుల్యం చేయడం స్థిరత్వానికి ఒక నిబద్ధతగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ, ఫోర్త్ సిటీ, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ఇంటలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ సుస్థిర సాంకేతికల చుట్టూ అభివృద్ధి కేంద్రీకృతమై ఉంది. కీలక పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవకాశం కల్పిస్తాయన్నారు. తెలంగాణలో సమృద్ధిగా ఉన్న వనరులు, నైపుణ్యం కలిగిన కార్మికులు వ్యాపార అనుకూల సంస్థలు గ్రీన్ పవర్ రంగాల్లో కంపెనీలు అభివృద్ధి చెందడానికి మంచి అవకాశాలను అందిస్తున్నాయి అన్నారు. 300 రోజులకు పైగా ఉండే సూర్యరశ్మితో సుమారుగా 26.4 గిగావాట్ల సామర్థ్యం అంచనా వేస్తున్నట్టు తెలిపారు. భారతదేశంలో బలంగా గాలులు వీచే మొదటి ఎనిమిది రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ ఉందన్నారు. 150 మీటర్ల వద్ద సుమారుగా 54 గిగావాట్ల గాలి సామర్థ్యం కలిగి ఉందన్నారు. రాష్ట్రంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ లలో పంప్ ఆపరేషన్లతో రాష్ట్రంలో రెండు ప్రధాన హైడ్రో ప్రాజెక్టులు ఉన్నాయి. ఇక్క స్టోరేజ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు రిజర్వాయర్లు, పాడుబడిన గనులు మొదలైన వాటిని ఉపయోగించి నది మరియు నది వెలుపల పంపుడ్ స్టోరేజీ ప్రాజెక్టులను చేపట్టడానికి మరింత అవకాశం ఉందని వివరించారు. ఇతర గ్రీన్ పవర్ సంభావ్యతలో హైడ్రోజన్, జియో థర్మల్ ( సుమారు 1500 నుంచి 3,000 మెగావాట్ల) మినీ హైడల్ ( సుమారు 250 మెగావాట్ల) విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం స్థిరమైన, విశ్వసనీయమైన గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి సమగ్ర గ్రీన్ పవర్ ఎనర్జీ పాలసీని అభివృద్ధి చేస్తుందన్నారు. సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే వారంతా హైదరాబాద్ కు రావాల్సిందిగా మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ప్రధాని మోడీతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్, గోవా, రాజస్థాన్ ముఖ్యమంత్రిల తో పాటు కేంద్ర గ్రీన్ పవర్ మంత్రి, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్లు ముషారఫ్, వరుణ్ రెడ్డి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకే తొలి ప్రాధాన్యం..

- ప్రతిష్టాత్మకమైన ఏపీపీసీబీ చైర్మన్ గా మాజీ ఐఏఎస్ కృష్ణయ్య
- చైర్మన్ గా బాధ్యతలు నేడు చేపట్టిన కృష్ణయ్య
- అభినందనలు తెలిపిన నేతలు, పార్టీ కార్యాలయ సిబ్బంది - సి.ఎం చంద్రబాబు, డిప్యూటీ సి.ఎం పవన్, హెచ్ ఆర్ డి మంత్రిశాఖ నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కృష్ణయ్య



**అమరావతి, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి రుజువు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ప్రజతకోసం, పార్టీకోసం కష్టపడిన ఎందరో ఆశావాహులు ఎదురుస్తున్న కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీకి తొలి అడుగు పడింది. అందులో భాగంగానే విశ్రాంతి ఐఏఎస్ అధికారి పి. కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ గా కృష్ణయ్య ఈరోజు బాధ్యతలు చేపట్టారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన కృష్ణయ్యను పార్టీ కార్యాలయ సిబ్బంది, నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు. తొలి నామినేటెడ్ పోస్టును దక్కించుకున్న కృష్ణయ్య కోసం కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, ప్రోగ్రాం కమిటీ ఇంఛార్జ్ నున్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ..తొలి నామినేటెడ్ పోస్టును బీసీలకు చంద్రబాబు కేటాయిండం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీపీసీబీ చైర్మన్‌గా ఆయన రాష్ట్రానికి మరిన్ని విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఐఏఎస్ అధికారిగా కృష్ణయ్యకు ఉన్న అపారమైన అనుభవంతో ప్రభుత్వానికి, ప్రజలకు మరిన్న ఉన్నతమైన సేవలు అందించాలని కాంక్షించారు.

## తెలంగాణ వరద బాధితులకు మాజీ ఎంపీ మేకపాటి రూ.25 లక్షలు విరాళం

## సీయం రేవంత్ రెడ్డికి చెక్కు అందచేత



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల వరదలతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవడంతో వారి సహాయార్థం నెల్లూరు మాజీ ఎంపీ, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహన్ రెడ్డి రూ.25లక్షలు విరాళం ప్రకటించిన విషయం విధితమే. సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ సీయం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రూ.25లక్షల చెక్కును అందచేశారు.తీవ్ర వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడిన ప్రజలందరిని ఆదుకునేలా ప్రభుత్వం కృషి చేయాలని, ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్వచ్ఛంధసంస్థలు తమ వంతు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ సీయం రేవంత్ రెడ్డి మాజీ ఎంపీ మేకపాటిని శాలువాలతో ఘనంగా సత్కరించి ఆయన అందచేసిన సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకుంటున్నామని, బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు సీయం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ ఎంపీ మేకపాటి వెంట ఆయన తనయుడు మేకపాటి పృద్విరెడ్డి ఉన్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో రాచరిక దర్పం మాయం

**స్నేహ,మర్యాదపూర్వక సేవలే లక్ష్యం...**

**-స్పెషల్ సిఎస్ (రెవెన్యూ) ఆర్పి సిసోడియా.**

**విజయవాడ, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల ద్వారా ప్రజలకు మరింత స్నేహ, మర్యాదపూర్వక వాతావరణం కల్పించడమే తమ ధ్యేయం అని (రెవెన్యూ) స్పెషల్ సిఎస్ ఆర్. పి. సిసోడియా అన్నారు.స్థానిక చుట్టుగుంట సెంటర్ సమీపంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా గల గుణదల రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు సోమవారం సబ్ రిజిస్ట్రార్ ప్రత్యేక పోడియం తొలగించే కార్యక్రమానికి రెవెన్యూ స్పెషల్ సిఎస్ ఆర్ పి సిసోడియా ముఖ్యఅతిథిగా హాజరై స్వయంగా పోడియం తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఐజి ఎంవి. శేషగిరి బాబు, స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రిజిస్ట్రేషన్ అధికార్లు పోడియం తొలగింపు కార్యక్రమంలో పాల్గొని పోడియం తొలగించారు.

## ఏ.పీ.ఎం.పి.ఏ. తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా కోలా లక్ష్మీపతి



**తిరుపతి,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ.పీ.ఎం.పి. ఏ.) తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా కోలా లక్ష్మీపతి ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ప్రకటించారు. సోమవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర్ల శ్రీరామ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ పనిచేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులు వృత్తి పరంగానే కాక గత ప్రభుత్వాల హయాంలో జర్నలిస్టులకు ఉన్న సంక్షేమ పథకాలు కూడా కోల్పోయి ఇబ్బంది పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జర్నలిస్టు సంక్షేమంపై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, నూతన సమాచార కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించామన్నారు. అందులో భాగంగా జర్నలిస్టుల హెల్త్ కార్డుల పునరుద్ధరణ జరిగిందని అందుకు సమాచార, ఆరోగ్య శాఖ మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పరంగా గత ప్రభుత్వం విధించిన నిబంధనలను సరళీకరించాలని, వర్కింగ్ జర్నలిస్టు అందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని,జర్నలిస్టు హెల్త్ కార్డుల పరిమితి 5 లక్షలకు పెంచాలని, తక్షణమే జర్నలిస్టుల 10 లక్షల భీమా సౌకర్యాన్ని 20 లక్షలకు పెంచి పునరుద్ధరించాలని ఆయన డిమాండు చేశారు. జర్నలిస్ట్ పిల్లలకు విద్యాసంస్థల్లో ఫీజ్ రాయితీ జీవోను రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేయాలన్నారు. కరోనా లో చనిపోయిన పాత్రికేయ మిత్రుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా తక్షణం అందజేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిస్వార్థంగా సేవలను అందిస్తూ చనిపోయిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, 20. సంవత్సరాలు జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ పలు రాష్ట్రాలలో అమల్లో ఉన్న విధంగా నెలకి రూ.10,000 గౌరవ పెన్షన్ స్కీమును జర్నలిస్టులకు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలం,ఇళ్ల నిర్మాణంకు ప్రభుత్వం సానుకూలంగా జీవో ఇవ్వాలని ఆయన కోరారు. ఏపీ.ఎం.పి. ఏ. తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు గా నియమితులైన కోలా లక్ష్మీపతి నేతృత్వంలో సీనియర్ జర్నలిస్టులు సి.బి. మోహన్ రావు, జి గాంధీ, కాటా కృష్ణ, ఏర్పేడు హరిబాబు, తులసి రామ్ చిత్తూరు, వంశీకృష్ణ రేణిగుంట, కోయల శ్రీనివాసులు తిరుమల, కుమార్ రాయల్ తిరుమల, మద్దు బాల మురళీ కృష్ణ యాదవ్, మణి తదితరులు ఉమ్మడి జిల్లాలలో సభ్యత్వం పూర్తి చేసుకుని ఏపీ.ఎంపి. ఏ.రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.

# వేలం పాటలో వినాయక లడ్డుని దక్కించుకున్న బి.ఎన్. వీరు యాదవ్



**కూకట్ పల్లి సెప్టెంబర్16 (వార్తాప్రభ):** హైదర్ నగర్ డివిజన్ లోని బృందావన్ కాలనీ వర్టెక్స్ ప్లెసెంట్ గృహ సముదాయాల్లో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు బి.ఎన్ వీరు యాదవ్. పోటీగా సాగినలడ్డూ వేలం పాటలో అక్షరాల 2లక్షల 25 వేల రూపాయలను వెచ్చించి గణనాధుని లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు ఆయనకు శాలువాతో సత్కరించి, పూలమాలవేసి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ మండపాల వద్ద పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన శేరి సతీష్‌రెడ్డి



**కూకట్ పల్లి,సెప్టెంబర్16(వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కె.పి.హెచ్.బి. కాలనీ డివిజన్లో వివిధ వినాయక మండపాలలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయా ప్రాంతాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాలు) మహిళా నాయకురాలు రేష్మ ,ఫణీంద్ర ,శ్రీధర్ చారి,రాజు ముదిరాజ్,రామకృష్ణ రెడ్డి,గిరి నాయుడు గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను, వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి- సిపిఎం



**వీరులపాడు,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** మండలం లో జుజ్జూరు గ్రామ శాఖ సమావేశం కామ్రేడ్ లాలా అహ్మద్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రెటరియట్ సభ్యులు కోటా కళ్యాణ్ మాట్లాడుతూ మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు మినుము, పెసర, వరి, మొక్కజొన్న పూర్తిగా దెబ్బతిన్నాయి ప్రభుత్వ అధికారులు ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేశామని చెబుతున్న ఈ పంటకు ఎంత నష్టపరిహారం ఇస్తారో తెలియని పరిస్థితి ఉందని ఆయన అన్నారు అదేవిధంగా వ్యవసాయ కార్మికుల 15 రోజులుగా పనులు లేక ఉన్నారని రోజుకి 300 కూలీ వచ్చేదని ఒక్కొక్కరికి 4000 నుంచి 5000 రూపాయలు ఆదాయం కోల్పోయారని వ్యవసాయ కార్మికుల కు ప్రభుత్వం 10000 రూపాయలు ఉపాధి భృతి ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ భారీగా పొంగి పొర్లుటం వల్ల అటు వైరా ఏరు ఇటు కట్టలేరు కూడలి వద్ద ఉన్నాం లో బిజీ పూర్తిగా కొట్టుకుపోయింది ప్రభుత్వం వెంటనే స్పందించి హాయ్ లెవెల్ బ్రిడ్జి ఉన్న నిరుపయోగం గా ఉన్నది దీనికి రోడ్డు సౌకర్యం కలిపించి రహదారి పునార్ధనను చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మంగళపూడి సుందర్ రావు యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# "వన్ లైఫ్ వన్ ఎర్త్ గ్రూప్" వరద బాధితుల సహాయం....



**విజయవాడ, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** వరద బాధితులకు తమ వంతు సహాయం అందించాలన్న లక్ష్యంతో నగరంలో వరద ముంపుకు గురైన వారికి నిత్యావసర సరుకులను, నిత్యం ఉపయోగించుకునే వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు "వన్ ఎర్త్ వన్ లైఫ్" టెర్రస్ గార్డెన్ గ్రూప్ సభ్యురాలు ఏలూరు లీలా కుమారి స్పష్టం చేశారు. సింగనగర్ ప్రాంతంలో వరదలో పూర్తిగా నిరాశ్రయులైన వారికి నిత్యావసర సరుకులు అందజేస్తున్నట్లు వివరించారు. ఆదివారం "వన్ ఎర్త్ వన్ లైఫ్" టెర్రస్ గార్డెన్ గ్రూప్ ఆధ్వర్యంలో బుడమేరు వరద ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు, నిత్యం ఉపయోగించుకునే వస్తువులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యురాలు ఏలూరి లీలా కుమారి మాట్లాడుతూ బుడమేరు వరదల కారణంగా విజయవాడ నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, కొంతమంది పూర్తిగా నిరాశ్రయులయ్యారని, వారికి తమ వంతు సహాయం అందించాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సింగ్ నగర్, కృష్ణలంక ప్రాంతంలో పూర్తిగా వరదలలో ఇల్లు కోల్పోయిన వారిని సుమారు 200 మందిని గుర్తించి వారికి కావలసిన నిత్యవసర సరుకులు, ఇంటిలో వాడుకునేటటువంటి వస్తువులైన బకెట్, సబ్బులు, దుప్పట్లు, బట్టలు వంటి వాటిని పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గ్రూపు సభ్యులు అందరం సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ అడ్మిన్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలన్న లక్ష్యంతో టెర్రస్ గార్డెన్ గ్రూప్ ను ఏర్పాటు చేశామని పర్యావరణం కాపాడటంతో పాటు వరదలలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సహాయం అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. గ్రూప్ సభ్యులు వెలగా సురేష్ కుమార్ మాట్లాడుతూ స్వయంగా వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి సింగ్ నగర్ లో పూర్తిగా నిరాశ్రయులైన వారిని కొంతమందిని గుర్తించి వారికి సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు వంగా విజయ్, అరెకేపూడి సురేష్, పాలడుగు సురేష్, కమలాకర్ మద్దిరాల, ఏలూరి వెంకటేశ్వరరావు, వీరవనిత, కృష్ణవేణి, సరిత, జమునారాణీ, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# వరదల వేళ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ సేవలు స్ఫూర్తి దాయకం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా
- సింగ్ నగర్ లో 2500 కుటుంబాలకు ఒక్కొక్కటీ రూ.1100 విలువైన వస్త్రాల పంపిణీ




**విజయవాడ, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** వరద బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ ముందడుగు వేయటం స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవిన్యూ, విపత్తుల నిర్వహణ, భూ పరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ఆర్ పి సిసోడియా అన్నారు. సోమవారం విజయవాడ సింగ్ నగర్ లో అసోసియేషన్ సమకూర్చిన వస్త్రాలను, సిసోడియా వరద బాధితులకు పంపిణీ చేసారు. ఒక్కొక్కటీ రూ.1100 విలువైన వస్త్రాల సంచిని 2500 కుటుంబాలకు పంపిణీ చేయగా, దానిలో ఒక చీర, లంగా, నైటీ ,లుంగీ, టవల్ అందించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ వరద రూపంలో ప్రకృతి ప్రకోపానికి గురైన సాటి మనుషులను ఆదుకొనడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఉద్యోగులు ఇప్పటికే 25 లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారని, తాజాగా ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ గోపాల్, జనరల్ సెక్రటరీ ఎం కృష్ణ ప్రసాద్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు శాఖ విజయవాడ డిఐజి ఎ.రవీంద్రనాద్, నెల్లూరు డిఐజి వి. కిరణ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా రిజిస్ట్రార్ వి. ఎస్. ఆర్. ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ (మార్కెట్ వాల్యూ అండ్ ఆడిట్) కె. రామారావు, రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ అదికారలు, ఉద్యోగులు పాల్గొన్నారు. వరదల సమయంలో నిరంతరం సేవలు అందిస్తూ, బాధితులకు అండగా నిలిచిన సిసోడియను శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వర రావు ప్రత్యేకంగా సత్కరించారు. ఉదారత చూపుతూ ఇంత పెద్ద సంఖ్యలో వస్త్రాలను పంపిణీ చేయటం పట్ల సింగ్ నగర్ వాసులు ఆనందం వక్తం చేసారు.

# లోక్ అదాలత్ లో 126 కేసులు పరిష్కారం- గౌరవ జడ్జి ఎం.శైలజ



**మైలవరం:సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** దేశవ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా,మైలవరం కోర్టు పరిధి అదాలత్ లో శనివారం 126 కేసులు పరిష్కారం అయ్యాయని మైలవరం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,గౌరవ జడ్జి ఎం. శైలజ గారు తెలిపారు.రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంక్ కేసులు పరిష్కారం చేసుకొని తద్వారా సమయం డబ్బు ఆదా చేసుకోవచ్చుని జడ్జి శైలజ తెలిపారు.కోర్టు హాల్లో జరిగిన న్యాయ సదస్సులో మైలవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి వీటి కిషోర్, సీనియర్ న్యాయవాదులు ఎస్ వి కె సత్యనారాయణ రావు, పజ్జూరు రామకృష్ణ, బుద్ధవరపు వెంకట్రావు, ఎం.శరత్ బాబు, ఎం. తనూజ్, మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్, మైలవరం, రెడ్డిగూడెం, జి.కొండూరు ఎస్సైలు కె. సుధాకర్, బి.మోహన్ రావు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేను సహితం అంటూ ముందుకొచ్చి ఆదుకున్న బెరాకా మినిస్ట్రీస్ కిరణ్‌పాల్




**మచిలీపట్నం, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాలో వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు, శాసనసభ్యులు, నాయకులు బాధితులను ఆదుకోవడంలో ఎంతగానో శ్రమించారు. మచిలీపట్నంకు చెందిన బెరాకా మినిస్ట్రీస్ ఛైర్మన్ కిరణ్‌పాల్ ఈవిపత్కర పరిస్థితిని చూసి చలించి మనవతా దృష్టితో అభాగ్యుల్కెన, నిలువ నీడ లేని వారినందరినీ ఆదుకోవాలన్న సంకల్పంతో ముందుకు వచ్చారు. ఒక్కో కిట్ 2వేల రూపాయిలు విలువ కలిగిన నిత్యవసరాలు, చీరలు, దుప్పట్లు, టవల్స్ తదితర వాటిని విజయవాడ శాసనసభ్యులు గద్దె రామ్మోహనరావు చేతుల మీదుగా విజయవాడ 2వ డివిజన్ కార్యాలయంలో కిరణ్‌పాల్ సహకారంతో నిత్యావసర కిట్లను బాధితులకు అంతజేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు గద్దె రామ్మోహనరావు మాట్లాడుతూ సోదర సమానుల్కెన కిరణ్‌పాల్ బాధితులను ఆదుకోవడానికి ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమన్నారు. బెరాకా మినిస్ట్రీస్ ద్వారా కిరణ్‌పాల్ ఎందరినో ఆదుకుంటున్నారని విద్య, వైద్యను అందిస్తూ ఇళ్లు లేని పేదలను అనేక రకాలుగా ఆదుకుంటున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో కిరణ్‌పాల్‌తో పాటు ఆయన అనుచరులు, విజయవాడ డివిజన్ అధ్యక్షులు దాసరి గాబ్బియేలు, నాయకులు ఎస్.కృష్ణప్రసాద్, ఎం.కృష్ణ, పర్వతనేని రత్నశ్రీ, వెల్లంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, విజయవాడ

I.A. No. 122/2024
In
I.P. No. 18/2024

Between :-
దాసరి రామకృష్ణ ... పిటీషనర్
మరియు
బండి క్రాంతి మరియు 13 మంది ఇతరులు ... రెస్పాండెంట్స్

టు
**రెస్పాండెంట్ నెం. 10** :
మద్రాపు రాము, S/o. తెలియదు, C/o. మురళి కాంప్లెక్స్, U.N. నర్సరాజు వీధి, పప్పులమిల్లు సెంటర్, మధురానగర్, విజయవాడ – 11.
**రెస్పాండెంట్ నెం. 12** :
నాదిపల్లి లక్ష్మణరావు, S/o. తెలియదు, మెట్ల బజారు, కృష్ణలంక, విజయవాడ – 13.

పైన ఉదహరించిన రెస్పాండెంట్స్ నెం. 10 మరియు 12 వార్ల హాజరు నిమిత్తం ది. 03-10-2024నకు వాయిదా అయి వున్నది. ఆ రోజున ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు ముందు రెస్పాండెంట్స్ నెం. 10 మరియు 12 లు వ్యక్తిగతంగా కాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఏమైనా అభ్యంతరములు వున్న యెడల తెలియ పరుచుకొనవలెను. అలా హాజరు కాని యెడల రెస్పాండెంట్స్ నెం. 10 మరియు 12 లకు వ్యతిరేకంగా పై పిటిషన్‌ను తీర్మానించడును.

(As per the Court Orders)
ఇట్లు
సుంకర నాగ శ్రీనివాసరావు
సుంకర శిరీష
T. దీప్తి, L. సాయి హర్షిత
న్యాయవాదులు
విజయవాడ
13-09-2024

# తుంగభద్ర జలాశయానికి తగ్గిన వరద ప్రవాహం

**హోలహర్వి: సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగు, సాగు నీరు అందించే వరప్రదాయిని తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం తగ్గిందని టీబీ డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. ఎగువన వర్షాలు తగ్గడంతో జలాశయానికి సోమవారం 18,737 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం జలాశయంలో 1632.00 అడుగులకుగాను 101.77 టీఎంసీల నీటి నిల్వ ఉందని పేర్కొన్నారు. జలాశయం నుంచి వివిధ కాల్వలకు, నదికి కలిపి 18,137 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పాస్‌పోర్టు పోయినది

కృష్ణాజిల్లా, కృత్తివెన్ను మండలం, పల్లెపాలెం గ్రామం, లక్ష్మీపురం, డోరు నెం.2-103రను వాస్తవ్యురాలు బొడ్డు ఏసుబాబు గారి కుమార్తె బొడ్డు వసంత అను నేను ది.10-09-2024వ తేదీన విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లోనికి వెళ్లుచుండగా బ్యాగ్‌లో ఉంచిన పాస్‌పోర్టు నెం.యు2190564, విజయవాడలో ది.30-12-2019న జారీచేయబడిన ఒరిజినల్ పాస్‌పోర్టు జారి పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో ఎక్కడ వెదకిననూ కనిపించలేదు. సదరు పానుపోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9000972943, 9542856943

# ముస్లిం సోదర సోదరీ మణులు కుమీలాదున్నబి శుభాకాంక్షలు



**వీరులపాడు, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** జుజ్జూరు గ్రామం లో సోమవారం నాడు మిలాదున్నబి పండుగ పర్వదినాన ముస్లిం సోదరులు మాట్లాడుతూ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినరోజు.ప్రవక్త బోధనలైన దాతృత్వం,కరుణ, ధార్మిక చింతన, సర్వమానవ సమానత్వం, ఐకమత్యం, మానవాళికి సదా అనుసరణియమనే వీటన్నింటినీ తెలియజేసే పండుగే మీలాదున్నబీ అని అన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన గణపతి ఉత్సవాలు- మాజీ కార్పొరేటర్ బాబి భారీ ఎత్తున అన్నదానం

**కాకినాడ, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ కోకిల సెంటర్ యాభై బిల్డింగ్ సెంటర్ నందు కంపర బాబి ఆధ్వర్యంలో గణపతి భక్త బృందంచే నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా కంపర బాబి మాట్లాడుతూ తన సోదరుడు స్వర్గీయ కంపర రమేష్ నేతృత్వంలో గణపతి నవరాత్రులు అత్యంత వైభవోతంగా నిర్వహించడం జరిగేవని,ఆయన లేని లోటు తీరందని అయితే ఈ ఉత్సవాలు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి,కంపర రమేష్ మిత్రమండలి సహాయసయకారాలతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగిందని బాబి తెలిపారు.గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం చేసామని, ఈ అన్నదాన కార్యక్రమం వేల మంది భక్తులు, మహిళలు,వృద్ధులు,నగర ప్రముఖులు ఈ అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని బాబి తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్,జక్కా శ్రీను, కృష్ణ చైతన్య,డాక్టర్ చిట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఒకరిని ప్రేమించాలన్న, వేరొకరిని ఆదరించాలన్న ఆ దేవుడే నడిపిస్తాడు



**విస్సన్నపేటసెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో వినాయక చవితి సందర్భంగా తనను ఎందరెందరో కలిశారని తన వంతు వాడవాడలా చేయూతనిచ్చానని టిడిపి నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు అను మోలు శివ బాజీ తెలియజేశారు. విగ్రహాల ఏర్పాటుకు అన్నదాన కార్యక్రమాలకు డీజే ఏర్పాటుకు అడిగిన వారు అడిగినట్లుగా తన వంతు చేతనిస్తున్నానంటే దానికి ప్రధాన కారణం తన పూర్వజన్మ సుకృతమని తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఆజన్మాంతం రుణపడి ఉంటాను అని అన్నారు. . వినాయక నవరాత్రులు సందర్భంగా శివ బాజీ స్వాతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఒకరిని ప్రేమించాలన్న వేరొకరిని ఆదరించాలన్న ఆ దేవుడు ఆదేశిస్తేనే మనం ముందడుగు వేయగలమన్నారు.

# గణపతి లడ్డుని 37 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్న మల్లికార్జున్



**కూకట్ పల్లి సెప్టెంబర్15 (వార్తాప్రభ):** కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ కాలనీ లోని రోడ్ నెంబర్ 13 లో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డును కాలనీకి చెందిన మల్లికార్జున్, లడ్డూ వేలం పాటలో పాల్గొని 37 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు ఎం.విఠల్ ఆయనకు శాలువాతో సన్మానించి పూలమాలవేసి లంబోదరుని లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఏం.విఠల్, టీ.నర్సింలు,రామ్ రెడ్డి,సతీష్,మల్లేష్ యాదవ్,ఎర్రన్న సోపాన్ రావు,పరమేష్ గౌడ్,టైల్స్ శ్రీనివాస్,కాసిం యాదవ్, శ్రీనివాస్, మంవిాళలు, చిన్నారులు, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంజనీర్ డే



**మచిలీపట్నం సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే ను నగరంలో పలువురు ఇంజనీర్లు ఘనంగా జరుపుకున్నారు. నగరంలోని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం భాస్కరరావు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ఆదర్శాలను, ఆయన చేసిన సేవలను ఇంజనీర్లు స్ఫూర్తిగా తీసుకొని సేవ చేయాలన్నారు. విశ్వేశ్వరయ్య అంకితభావంతో దేశానికి చేసిన సేవలు వల్లనే ఈనాడు మనం ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ఎదుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ భాస్కరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

# రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం లడ్డు వేలం పాట...

**కూకట్ పల్లి,సెప్టెంబర్16(వార్తాప్రభ):** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం దగ్గర సోమవారం అన్న ప్రసాద కార్యక్రమము జరిగింది. అదేవిధంగా లడ్డు వేలం పాట నిర్వహించగా సూర్యనారాయణ లక్ష రూపాయలకు గణనాథుని లడ్డు దక్కించుకున్నారు. వారికి అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు సన్మానం చేసి లడ్డు అందజేశారు. అన్న ప్రసాద కార్యక్రమానికి ఏఎస్ రాజ్ నగర అధ్యక్షులు సతీష్ రావు నాయుడు కమిటీ సభ్యులు అదేవిధంగా వివేకానంద నగర్ కమిటీ సభ్యులు దేవినేని ప్రసాద్ , రాజు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమానికి అధ్యక్షులు పురేందర్ రెడ్డి కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, శ్రీనివాసరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో కంటి ఆపరేషన్లకు తరలిన వృద్ధులు



**కనిగిరి సెప్టెంబర్ 16 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో ఈనెల 14వ తేదీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ , శంకర కంటి ఆసుపత్రి, మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 106 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 84 మంది వృద్ధులు కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 73 మంది వృద్ధులు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటుచేసిన రెండు ప్రత్యేక వాహనాల్లో సోమవారం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి తరలి వెళ్లారు. ఆపరేషన్లకి వెళ్ళిన వారు ఆపరేషన్ అనంతరం బుధవారం తిరిగి రానున్నారు.

## లింగారెడ్డి పాలెం లో గణనాధుని ఉత్సవాలలో భాగంగా అన్నదానం.



**కోడూరు,సెప్టెంబర్16( వార్తా ప్రభ) :**కోడూరు మండలం లింగారెడ్డి పాలెం రామాలయంలో ఏర్పాటు చేసిన ఘననాదుని ఉత్సవాలలో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కి కోడూరు మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు మర్రి గంగయ్య, గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గ, మాజీ పంచాయతీ సర్పంచ్ కడవకొల్లు నాంచారయ్య, జనసేన నాయకులు యర్రంశెట్టి దామోదర్ ముందుగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కోడూరు మండలంలోని వివిధ గ్రామనుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**కూకట్ పల్లి సెప్టెంబర్16(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి లోని కె.పి.హెచ్.బి కాలనీ డివిజన్ లో రోడ్ నెంబర్ వన్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాలు) మహిళా నాయకురాలు రేష్మ , మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నరసింహ నాయి , కెపిహెచ్బి అధ్యక్షుడు పన్నాటీ రమేష్ నాయి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయి, ఫణీంద్ర ,శ్రీధర్ చారి,రాజు ముదిరాజ్,రామకృష్ణ రెడ్డి,గిరి నాయుడు గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం ప్రారంభించిన తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి



**విస్సన్నపేట సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్ఆర్ఐ కనక పూడి రామారావు ఫౌండర్ ఆఫ్ సీఈవో కేఆర్డిఎల్ గ్లోబల్ చికాకో అమెరికా ఆధ్వర్యంలో జరిగే మెగా మెడికల్ క్యాంపును తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి మండలంలో కూడా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పేదలకు ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయటం శుభ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ పల్లె పోగు ఏసు రాజీవ్ కుమార్, టిడిపి రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు( బద్దే) , జిల్లా టిడిపి నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) , ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, రెడ్డిగూడెం సీనియర్ టిడిపి నాయకులు నాగేశ్వరరెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు నాదెళ్ల నాగమణి, ఆర్యవైశ్య ప్రముఖులు వైభవ్ జ్యుయలరీ అధినేత కె.వి నాగేశ్వరరావు జిల్లా టిడిపి నాయకులు ఆకుల రాధాకృష్ణ తెలుగు యువత జిల్లా కార్యనిర్వ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ కిలారి అప్పారావు కంభంపాటి శ్యామ్ బదరీనాథ్ పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు మర్రి బోయిన వెంకటేశ్వరరావు (చిన్నోడు) , ఎం ప్రభాకర్ ఎం వంశీ ఎం ప్రసాద్ శ్రీశ్రీ ఆర్ పి మండల మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి పల్లె పా%శీ% రాంబాబు దయక నారాయణ సుధాకర్ రెడ్డి వెంకటేశ్వరరావు జనసేన నాయకులు ఏ శ్రీను ఎన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# బాలాజీ బంజారా యూత్ అసోసియేషన్ గణపతి లడ్డు 1,53000 వేలకు వేలం



**రాయపర్తి సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ)** రాయపర్తి మండల బాలాజీ తండా గ్రామంలో బాలాజీ బంజారా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణనాధుని లడ్డు వేలంపాట నిర్వహించారు. యూత్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ...ఉదయం, సాయంత్రం విఘ్నేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించి,నైవేద్యం సమర్పించి పాడిపంటలు చల్లగా ఉండాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు మండపం నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని లడ్డూ వేలం పాట విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఐదు సంవత్సరాలుగా ఘనంగా జరపడం జరుగుతుందని అని అన్నారు. యూత్ ఆధ్వర్యంలో గణపతి లడ్డు వేలం పాట 1,53,000 వేలకు మొట్టమొదటిసారిగా పాడిన బానోతు రంగమ్మ %ఽ% లక్ష్మణ్ నాయక్(మాజీ ఎంపీటీసీ) వారి కుటుంబ సభ్యులు బానోతు క్రాంతి నాయక్, మమత, బానోద్ విక్రాంత్ మరియు వారి కుటుంబ సభ్యులు గత రెండు సంవత్సరాలు కూడా వేలం పాటలో పాల్గొని లడ్డు తీసుకోవడం,అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గణపతి లడ్డు వేలం పాట పాడి తీసుకోవడం జరిగిందని అన్నారు.గణపతి లడ్డు వేలం పాటకి సహకరించిన ప్రతి ఒక్కరికీ మండపం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోత్ బాబు నాయక్, బానోత్ శ్రీనివాస్, బానోత్ సోమ్లు నాయక్, బానోత్ జనార్ధన్, గూగుల్ టప్పయ్య, మరియు యూత్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు కోట రాఘవయ్య విద్యాసంస్థల సహాయం అభినందనీయం

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

-రూ.లక్షా 60వేలతో 300 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**కోడూరు, సెప్టెంబర్16(వార్తా ప్రభ) :**వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలు ప్రశంసనీయులని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డ మండల పరిధిలోని దక్షిణ చిరువోలులంకలో 300 మంది వరద బాధితులకు కోడూరు కోట రాఘవయ్య విద్యాసంస్థలు, రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కోట రాఘవయ్య జూనియర్ మరియు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కోట వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో రూ.లక్ష 60 వేలతో నిత్యవసర సరుకులు తమవంతు సహాయంగా అందించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి వరద బాధితులకు కోట రాఘవయ్య విద్యాసంస్థల సహాయాన్ని అందించారు. వరద బాధితులకు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందిస్తున్న అపూర్వ సహకారం వరద బాధితులకు కొంతమేరకు ఉపశమనం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి తోడు స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల సహాయం వరద బాధితులకు అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు బచ్చు రాఘవయ్య, ఎస్సీ సెల్ నాయకులు గోసాల బాలకోటేశ్వరరావు, నాయకులు పీతా వెంకటేశ్వరరావు, కొప్పనాతి సీతారామయ్య, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు బచ్చు మురళీకృష్ణ, విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ వి.వరప్రసాద్, కే.జగన్, కే.అనిల్ కుమార్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గణనాథుని మండపంలో బీసీ నేత వేముల భగవాన్ దాస్ కు "భేరి" ఘన సత్కారం



**హైదరాబాద్,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో మహా గణనాథుని పూజలు కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా బీసీ సంఘం నాయకులు వేముల భగవాన్ దాస్ కి ఘనంగా సన్మానము చేశారు. తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మహా గణనాథుని ఆశీర్వాదం అందరి మీద ఉండాలని అందరూ ఆనందంగా జీవించాలని ఐక్యమత్యంతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు. నేతాజీ నగర్ మేస్త్రి బిల్డర్స్ అసోసియేషన్ అంకంరావు మేస్త్రి, పెద్ద శ్రీనివాస్ మేస్త్రి, మాధవరావు మేస్త్రి, రవి మేస్త్రి, కొండయ్య మేస్త్రి, బ్రహ్మయ్య మేస్త్రి, మరియు మిగతా మేస్త్రి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కాలనీలో పెద్దలు మహిళలు యువజన నాయకులు అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అ గణనాథుని వేడుకొని తీర్థప్రసాద్ అన్న ప్రసాదం స్వీకరించారు. అందరికీ అదనవాజు ఆశీర్వాదం మీ ఇంటికి ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఐక్యమత్యమే మహాబలం అని కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పెదనాధుని వేడుతున్నారు.కాలనీ ఉపాధ్యక్షులు అధ్యక్షులు రాయుడు, వినాయక స్వామి విగ్రహ దాత సత్యనారాయణ ముదిరాజ్, సత్తెమ్మ, జయా రెడ్డి, రాధా రాణి రెడ్డి, గంగమ్మ, తెలుగు సుభాష్ ముదిరాజ్ యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, కే రాము యాదవ్, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్, శివ ముదిరాజ్, అర్జున్, శ్రీకాంత్ రెడ్డి, రవి నాయక్, నరేష్ నాయక్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాధుని వేడుకున్నారు.

# చరిత్రతోనే భావితరాలకు చక్కని బాట

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** చరిత్రతోనే భావితరాలకు చక్కని బాట ఏర్పడుతోందని ప్రపంచ నలుమూలల నుంచి వచ్చి సమావేశంలో పాల్గొన్న చరిత్ర ప్రొఫెసర్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో రెండురోజుల పాటు జరిగిన పుదుచ్చేరి ప్రపంచ చరిత్ర కాంగ్రెస్ ద్వితీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. చరిత్ర అంశాలను భావితరాలకు ఎప్పటికప్పుడు తెలియచేయాల్సిన బాధ్యత చరిత్రకారులపై ఉందని తెలంగాణా ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ లింబాద్రి పేర్కొన్నారు.అభివృద్ధికి మూలం చరిత్ర అని చరిత్రను సక్రమంగా




అధ్యయనం చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్ పర్సన్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వావిధ్యాలయ మాజీ రిజిస్ట్రార్ పుంజుల అలేఖ్య, ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్ర విభాగం ఆచార్యులు అడపా సత్యనారాయణ, లాక్ ఆఫ్ హెడేన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రపంచ హిస్టరీ కాంగ్రెస్ ప్రాంతీయ కార్యదర్శి, ప్రొఫెసర్ సుధారాణి, చరిత్ర విభాగం ప్రొఫెసర్ చెన్నారెడ్డి, అంబేద్కర్ విశ్వవిద్యాలయ డీన్ వడ్డాణం శ్రీనివాస్, చరిత్ర విభాగం అధ్యక్షుడు దయాకర్లు ప్రశంగించారు. రెండోరోజు ముగింపు సమావేశంలో శ్రీలంక పేరడియన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రోహిత్ దశనాయకే, సిక్కిం యూనివర్సిటీ ప్రొఫెసర్ అనీరా, పశ్చిమ బెంగాల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నందితాబెనర్జీ, కేరళ కరైకుడి అలగప్ప యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సెలర్ రాజేంద్రన్, ఎగ్జి క్యూటివ్ మెంబర్, ప్రొఫెసర్ చలపతిరావు, విజయవాడ పాయకాపురం ప్రభుత్వ



జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు పామర్తి లీలావతి, తదితరులు మాట్లాడుతూ మహోన్నతమైన వ్యక్తుల చరిత్రలను భావితరాలకు తెలియచేయాలంటే చరిత్ర సబ్జెక్టును కొనసాగించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశం కోసం పాటుపడిన వ్యక్తుల సాహసో పేత అంశాలను తెలియచేయాల్సిన బాధ్యత చరిత్ర అధ్యాపకులపై ఉందని, చరిత్ర లేనిదే దేశంలేదని అటువంటి చరిత్రను కొనసాగించాల్సి ఉందన్నారు.ఈ సందర్భంగా పలువురిని ఘనంగా సత్కరించారు. శ్రీలంక పెరిడియన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రోహిత్ దశనాయకే మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర కాంగ్రెస్ సమావేశాలు పుదు చ్చేరి, హైదరాబాద్ లలో సందీప్ దాసరి బృందం విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రపంచ చరిత్ర కాంగ్రెస్ మూడో సమావేశాన్ని వచ్చే ఏడాది శ్రీలంకలో నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ దాసరి వందన సమర్పణ గావించారు.

## కాటమరాజు పచ్చిక బయళ్ళ పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా సి.ఎం.ఆర్ యాదవ్



**తిరుపతి,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** అఖిల భారత యాదవ మహాసభ కాటమరాజు పచ్చిక బయళ్ళ పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా సీఎంఆర్ యాదవ్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్ సోంప్రకాష్ యాదవ్ మాట్లాడుతూప్రపంచ మానవ చరిత్రలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నో యుద్ధాలు, ఆటుపోట్లతో మానవ సమాజం ప్రతి హతంగా ముందుకు నడుస్తూ ఉందన్నారు. మానవ ఇతిహాసాలలో కొందరి పేర్లు మాత్రమే చిరస్థాయిగా నిలిచి ఉన్నాయనీ, కొందరు తత్వవేత్తలు, మేధావులు, రాజులు, చక్రవర్తులు, శాస్త్రవేత్తల ప్రభావము మానవ సమాజం మీద చెరగని ముద్రవేశారన్నారు. కానీ ఆంధ్ర రాష్ట్ర చరిత్రను చూస్తే రాజ్యాల కోసం, రాణుల (స్త్రీలు) కోసం, కులాల కోసం,మతాల కోసం, ప్రాంతీయ విభేదాల కోసం ఎన్నో సంఘర్షణలు యుద్ధాలు జరిగాయని,కానీ మూగజీవాల కోసం గోవులు, పశువుల సంపద, పశుసంపద ఆహారం కోసము పచ్చిక బయళ మేత పొలాల కొరకు, పశుగ్రాసం కోసం జరిగిన యుద్ధము ఒక్కటే కనిపిస్తుందన్నారు.ఆంధ్ర రాష్ట్రం మరియు తమిళనాడు ప్రాంతాలలో ఏ గ్రామానికి వెళ్లిన గ్రామ చెరువులు, గ్రామ పరిసర ప్రాంతాలలో గుట్టల వద్ద పశుగ్రాసానికి సంక్రాంతి పర్వదినాలలో పండుగ జరుపుకోవడానికి కాటమరాజు బిళ పేరుతో కాటమరాజు గుట్టలు, బయలు ప్రదేశము, కాటమరాజు గుంటలు అనేకము దర్శనమిస్తాయన్నారు. నాటి చరిత్రను పరిశోధిస్తే "యాదవ రత్న" "భస్మ శంకరుడుగా" పేరు ఎన్నిక కన్నా కాటమరాజు 1327 వ సంవత్సరంలో విశాఖపట్నం సమీపాన ఉన్న యలమంచిలి నుంచి ప్రయాణం చేస్తూ దక్షిణ భారతదేశంలోని గోదావరి, కృష్ణ, పెన్నా, స్వర్ణముఖి, తుంగభద్ర నది పరివాహక ప్రాంతాలలో తన గో సంపదతో కుదిరితే ఆరు ఆమడలు చెదిరితే 12 ఆమడల సంఖ్య కలిగిన ఆలమందలతో పర్యటించారన్నారు. నాటి పర్యావరణ పరిరక్షణకు మానవ సమాజానికి పాలు మరియు పాల ఉత్పత్తుల పంపిణీ వినియోగానికి ప్రాధాన్యమిస్తూ గంగమ్మ ఆలయాలు నిర్మాణం చేస్తూ ఆనాటి ప్రాంతీయ జమీందారుల ను పాలకులను ఒప్పించి గ్రామాలలో పశుపోషలను కాపాడుకోవడానికి కొన్ని బీడు భూములను కేటాయించడానికి ఒప్పించి శాసనాలు చేసినట్లు చరిత్ర చెబుతున్నదిని సోంప్రకాష్ తెలిపారు. కాలక్రమేనా కాటమరాజు పేరుతో పశువుల పండుగలు ఆవుల పబ్బము ఆయా పేరుతో మేత కొరకు బీడు భూములుగా గుర్తించి ఉన్న కాటమరాజు బయలు అన్యక్రాంతం కాకుండా నేటికీ కొన్ని చోట్ల కాపాడుతూ వస్తున్నారని, కానీ అధిక గ్రామాలలో ఈ భూములు అన్యక్రాంతము అయ్యాయనే ఆవేదన వ్యక్తం చేశారు.గత 700 సంవత్సరాల లో జరిగిన పరిణామములు ముఖ్యంగా పరాయి రాజుల పరిపాలన మత ఘర్షణల వలన కాటమరాజు భూములు మాయమైనాయని, గోదావరి జిల్లాలో పనిచేసిన నాటి ఒక కలెక్టర్ కాటమరాజు బీళ్లు బయలు పొలము మీద మద్రాస్ గవర్నర్ సమర్పించిన నివేదికలో కాటమరాజు బీళ్లు ప్రత్యేకతను గ్రామాలలో పసు పుపోసిన కోసం వాటి అవసరాన్ని గట్టిగా విన్నవించారన్నారు. స్వతంత్ర భారతదేశము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పడ్డ తర్వాత కూడా కాటమరాజు బిళ్లను కేటాయించటం పశువుల మేత బీడు భూములుగా నిర్వహించి వాటిని ఎట్టి పరిస్థితులలో అన్యక్రాంతం కాకుండా స్థానిక అనేక ఇతర అవసరాలకు గ్రీసింగ్ ల్యాండ్స్, పచ్చిక బయలు కన్వర్ట్ చేయటం గాని, కేటాయించటం గాని నిషేధించి ఎన్నో జీవోలు జారీ చేశారన్నారు. 1998 -2000 సంవత్సరంలో కాటమరాజు బిళ్లను కాపాడుకోవడానికి కొన్ని ప్రాంతాలలో ఉద్యమాలు జరిగాయి ఉదాహరణకు తిరుపతి రూరల్ మండలంలోని కుంటా పాకం వెదురుకుప్పం మండలంలో పచ్చిక పాలం మరియు చిన్న గొట్టి కళ్ళు మండలంలోని వివిధ ప్రాంతాలలో కాటంరాజు బీళ్ళ పరిరక్షణ కోసం ఉద్యమాలు జరిగాయని, స్థానిక అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కార్యకర్తలు ఉద్యమించి కాటమరాజు పచ్చిక బయలు అన్యక్రాంతం గురించి ఆనాటి కలెక్టర్ పి.కృష్ణయ్య కి విన్నవించడం సంబంధిత తాసిల్దార్ ఆఫీసులలో మెమో రాంధాలు ఇచ్చి ధర్నాలు నిర్వహించడంలో పచ్చికబైలను పరిరక్షించడం కాక ఉమ్మడి చిత్తూరు జిల్లా (నేటి చిత్తూరు తిరుపతి అన్నమయ్య) జిల్లాలో ప్రాంతాలలో కాటమరాజు భూముల మీద సర్వే చేయించడం పరిరక్షించడం కోసం చర్యలు తీసుకున్నారన్నారు. ప్రత్యేకించి గత 20 సంవత్సరాల్లో పశుగ్రాసానికి కేటాయించిన భూములను అన్యక్రాంతం చేయడము నోరులేని జీవాలకు పశుపోషకులకు గొర్ల పెంపకం దారులకు ప్రత్యేకించి యాదవులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఈ సమస్య మీద తిరుపతిలోని అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవ అభ్యుదయం సమావేశంలో చర్చించి ఈ అంశం మీద పోరాటానికి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి ఈ బిళ్లను భూములను కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందివ్వాలని ఆశయంతో నంద్యాల జిల్లా సంజామలలో ఒక సమావేశం నిర్వహించి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు తదుపరి ఆగస్టు 10 ,11 వ తేదీలలో తిరుపతిలో నిర్వహించిన సమావేశంలో కమిటీని ఏర్పాటు చేసి ప్రధాన డిమాండ్లతో 26 జిల్లాల కలెక్టర్లకు అర్జీలు ఇచ్చి తదుపరి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, మరియు గ్రామీణ అభివృద్ధి కి బాధ్యతగా కృషి చేస్తున్న గౌరవనీయులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కలిసి ప్రత్యేక బయలును భూములను పరిరక్షించడమే కాక పర్యావరణ హితానికి చేస్తున్న అడవుల పెంపకంలో ప్రతి గ్రామంలోని ఈ బిళ్లను చెట్లు నాటించి అన్యక్రాంతం కాకుండా పరిరక్షించవలసినదిగా విన్నవించుకోవడం జరుగుతుందన్నారు. ఈ చర్యల వల్ల యాదవ జాతికే కాక పశుపోషణ మీద జీవిస్తున్న అన్ని వర్గాల వారికి మేలు జరగడమే కాక పాల ఉత్పత్తి అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ఆదాయంలో ఎంతో ముందంజలో ఉంటుందని సీఎంకు, డిప్యూటీ సీఎం కు తెలియజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వై.ఎస్. యాదవ్, రీజినల్ కోఆర్డినేటర్స్ శేష పాణి యాదవ్, లక్ష్మీ ప్రసాద్ యాదవ్,నారాయణస్వామి యాదవ్, పళ్ళ రాజేష్ యాదవ్, కె.పి.యాదవ్, పెద్దన్న యాదవ్, వాసు యాదవ్, దత్తు యాదవ్, శివరాం యాదవ్, నాగ మల్లేశ్వరి యాదవ్ , లక్ష్మణ్ యాదవ్, సుబ్బారావు యాదవ్,అన్నపూర్ణ యాదవ్, రాధా యాదవ్, కొండలరావు యాదవ్, తిరుపతి రావు యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



చవటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి వరసిద్ధి వినాయకుడి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో వీరులపాడు ఎస్సై జి. అనిల్ , గురజాల అజయ్ గువ్వల సత్యనారాయణ తెదేపా నాయకుల గ్రామ ప్రజలు పాల్గొన్న చిత్రం **వార్తా ప్రభ,వీరులపాడు**

# శ్రీ ద్వారకా సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు పంపిణీ..



**గుడివాడ: సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక శ్రీ ద్వారకా సాయి సేవా సంస్థ వారిచే ఆదివారం ఎలపర్రు గ్రామంలో వరద బాధితుల సహాయయర్థం మా వంతు సహాయంగా కూరగాయులు, వస్త్రుసామాగ్రి, రుస్కులు, బిస్కెట్లు, వస్త్రాలు అందించడం జరిగింది. ఎలపరు గ్రామంలో బజార్లు ఇంకా నీటి లోనే ఉన్న దృశ్యాలు చూడవచ్చు.. దాదాపుగా 250 మందికి అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బల్లెం వాణీ గారు, విశ్వభారతి స్టాఫ్, శివపార్వతి, మరియు సత్య సాయి సభ్యుల సహకారం తీసుకోడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంటు దండముడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు, సెక్రటరీ మూర్తి, కోశాధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..



**గుడివాడ: సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ రూరల్ మండలం సేరి గొల్లేపల్లిలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ నూరే లక్ష్మీనారాయణ( గాంధీ) మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ దేశ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని, గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడుసార్లు మన దేశ ప్రధానిగా మూడోసారి ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా మన దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొని ఆడారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగు తుందని అందులో భాగంగానే గుడివాడ రూరల్ మండలంలో కూడా సభ్యత కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ మండల అధ్యక్షులు శీలం శంకర్రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొల్లిపర శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో 1లక్ష 17వెలకు.. స్వామి వారి ఉత్సవ లడ్డుల వేలం పాటలు

## 25కిలోల ఉత్సవ లడ్డును రూ. 62 వేలకు దక్కించుకున్న జనసేన నేత పంచకర్ల అమర్..



**గుడివాడ: సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్స వాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్,కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం మండపంలో భక్తులు స్వామి వారికి సమర్పించిన ఉత్సవ లడ్డులకు... దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలంపాట నిర్వహించారు. భక్తుడు అడపా శేఖర్ సమర్పించిన 25 కిలోల ఉత్సవ లడ్డును జనసేన పార్టీ నాయకులు పంచకర్ల అమర్ రూ.62 వేల హెచ్చు పాటకు దక్కించుకున్నారు.15 కిలోల ఉత్సవ లడ్డాను భక్తులు గుండుబోయిన చెన్నకేశవరావు రూ.30వెలకు,5 కిలోల లడ్డాను భక్తులు కూరాకుల సాయి మణికంఠ రూ.12వెలకు, శివలింగ ఆకారంలో ఉన్న 5 కిలోల లడ్డును జనసేన పార్టీ నాయకులు పడాల పూర్ణ రూ.13వేల హెచ్చుపాటలకు దక్కించుకున్నారు. వేలంపాటలో నాలుగు లడ్డూలకు ఒక లక్ష 17 ఆదాయం వచ్చినట్లు దేవస్థాన ఈవో ప్రసాద్ తెలియజేశారు. పాటదారులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉత్సవ లడ్డూలను అందజేశారు. శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆశీస్సులతో వాడ వాడల గణపతి నవరాత్ర మహోత్సవాలు ఎంతో వైభవంగా ముగియడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, దేవస్థాన కమిటీ సభ్యులు శలంకాయల లీలా కుమారి, లోయ వాసు, వికృతి పోతురాజు, పంచుమర్తి శ్రీనివాసరావు, సుశీల, శైలజ, పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాలగణపతి యువజన సంఘం ఆధ్వర్యంలో సరస్వతీ పూజలు

**కాకినాడ,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక 2 టౌన్ బసివిరెడ్డివారి వీధిలో శ్రీ బాలగణపతి యువజన సంఘం ఆధ్వర్యంలో 45వ గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రముఖ ఆడిటర్ డి.పి.ఆర్. స్వామి సౌజన్యంతో ఆదివారం విద్యార్థులతో సరస్వతీ పూజలు జరపగా 300మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం దాత డీవీఆర్ స్వామి చేతుల మీదుగా భారీ అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమాలకు యువజన సంఘం నిర్వాహకులు జీరి హరిసాయి, గౌరుసు లోవరాజు, సరగడ వెంకటరెడ్డి బ్రదర్స్, జీరి అభిలాష్, సరగడ వెంకట రమణ, టీడీపీ నాయకులు జీరి సత్యనారాయణరెడ్డి తదితరులు సారథ్యం వహించారు.



# మీలాదున్నబి సందర్భంగా రక్తదాన శిబిరం

## – సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలలో యువత ముందుండాలి – ఏసీపి రవికరణ్



**నందిగామ సెప్టెంబర్ 16 (వార్త ప్రభ)** మీలాద్ ఉన్ నబి( మహమ్మద్ ప్రవక్త జన్మదినం) పురస్కరించుకొని స్థానిక ప్రతిభా హైస్కూల్ వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ పాల్గొని రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు యువతకు ఆదర్శం కావాలని ఏసిపి పిలుపునిచ్చారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు చేయటం అభినందనీయం అని అన్నారు. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎండి షేర్ అలీ, ప్రతిభ హై స్కూల్ డైరెక్టర్ ఎండి సిద్ధిక్ హుస్సేన్,సీనియర్ ప్రముఖ న్యాయవాదులు షేక్ కరీముల్లా మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# సర్వ మానవ సమానత్వం

## – ప్రవర్త చూపించిన మార్గం

### – ముస్లిం సోదర సోదరీమణులకు మీలాదున్నబి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ సెప్టెంబర్ 16(వార్త ప్రభ):**– స్థానిక చందమామ పేట సెంటర్ వద్ద సోమవారం మీలాదున్నాబి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో ఏం ఏ ఎన్ సీ కమిటీ మైనారిటీ వారు గౌస్ – ఏ – పాక్ జండా చెట్టు వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం బోధనలైన దాతృత్వం,కరుణ,ధార్మిక చింతన, సర్వ మానవ సమానత్వం, ఐకమత్యం,మానవాళికి సదా అనుసరణీయమనే వీటన్నింటిని తెలియజేసే పండుగే మీలాదున్నబీ అని తెలియజేశారు. అనంతరం ఎన్ఏఎంసి కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సౌమ్య ప్రారంభించారు. అంతకుముందు 16వ వార్డులోని గ్యాస్ కంపెనీ ఎదురుగా విశ్రాంత సైనికులు వరద బాధితులకు అందజేసిన పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో సౌమ్య పాల్గొన్నారు. అనంతరం మధిర అర్చి వద్ద గల తాళ్లూరి ఫిల్లింగ్ స్టేషన్ నందు తాళ్లూరి ట్రస్ట్ వారు ఏర్పాటుచేసిన వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో సౌమ్య పాల్గొని బాధితులకు దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమాలలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ తదితర ఎన్ డి ఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆదిదేవుడుగా గణనాథుడు

## – శాసన సభ్యులు అరికేపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడుహౌవినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని హౌఏనుగు తల,మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగవినాయకచవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు. అని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు. పండుగను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య హౌఆనందాయకంగా, సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది. అదేవిదంగావినాయకచవితిపండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ హౌఅధికారులను ఆదేశించడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని,మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలపెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకవిగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడుహౌవినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని హౌఏనుగు తల,మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని హౌదేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగహౌవినాయకహౌచవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు. అని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు. పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య హౌఆనందాయకంగా,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది. అదేవిదంగావినాయక చవితిహౌపండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ హౌఅధికారులను ఆదేశించడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని,మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రాంచందర్ ముదిరాజు,లక్ష్మీ నారాయణ గౌడ్,మోహన్ ముదిరాజు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,జనార్ధన్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,నాగేశ్వర్ గౌడ్ ,కృష్ణ పటేల్,వీరేందర్ గౌడ్,ఓం ప్రకాష్ గౌడ్,భాస్కర్ గౌడ్,మహేందర్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్, రామచందర్ గౌడ్,శ్రీనివాస్ ముదిరాజ్,విజయ్ ముదిరాజ్,సాయి గౌడ్, రామచందర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్, వినయ్ ముదిరాజ్,రాజు, హన్మంతరావు,బాబూరావు, అశోక్,కొండయ్య,నరేందర్, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ శాంతి ర్యాలీ లో పాల్గొన్న ఎమ్ ఎల్ ఎ కాగిత



**పెడన సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**అల్లా దైవం కరుణ కృపతో ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.సోమవారం నాడు ముస్లిం సోదరులతో కలసి పెద్ద మసీద్ సెంటర్ నుండి బంటుమిల్లి రోడ్డు వరకు 'మిలాద్ ఉన్ నబీ' శాంతి ర్యాలీ లో అయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు శలపాటి వీరప్రసాద్ శీరం ప్రసాద్ పూలబాబు ఖదీర్ మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ముస్లిం యువత మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

# వివిధ వినాయక మండపాలను సందర్శించిన కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి,సెప్టెంబర్15 (వార్తాప్రభ):**వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 9 వ రోజు ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను సందర్శించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్. అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వి. వెంకటయ్య,బాలు యాదవ్,కాసిం యాదవ్,అప్పారావు,పరమేష్ గౌడ్, రామ్ రెడ్డి,మల్లికార్జున్,శంకర్ సింగ్, వెంకట్ యాదవ్,లోహిత్, జోగారావు. సంగారెడ్డి,అరుణ్,రాజు యాదవ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మరో వందే భారత్..?



**కూకట్ పల్లి సెప్టెంబర్14 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు వందే భారత్ ట్రైన్ మంజూరు కావడం శుభ పరిణామం, నేడు16వ తేదీ సోమవారం అహ్మదాబాద్ నుంచి ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించడం సంతోషకరమైన విషయమని సీనియర్ బిజెపి నాయకులు వీరు యాదవ్ తెలిపారు. నాగపూర్ – హైదరాబాద్, హైదరాబాద్ నాగపూర్ వందే భారత్ ట్రైన్ ప్రారంభం సందర్భంగా నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి ఇది చాలా ఉపయోగపడుతుందనీ తెలిపారు. కేవలం 7.20 గంటల్లో హైదరాబాదు నుంచి –నాగపూర్ వెళ్లే అవకాశం లభించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# సివిల్ కాంట్రాక్టర్ యనమదల సుధాకరరావు జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 16(వార్తాప్రభ)**రేమల్లే తెలుగుదేశం పార్టీ నాయకులు,సివిల్ కాంట్రాక్టర్ యనమదల సుధాకరరావు జన్మదిన వేడుకలు రేమల్లె గ్రామంలో వడ్లమూడి జానకి రామ్ మూర్తి ఆధ్వర్యాన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత మధ్య ఘనంగా జరిగాయి ముందు గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల విజేతలకు సుధాకర్ సొంత నిధుల నుంచి ప్రైజ్ మనీ అందజేశారు అనంతరం యువత బాణసంచ కాల్చుతూ కేక్ కటింగ్ చేయించారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అదే విధంగా గ్రామంలో చదువుకున్న యువతకు ఉపాధి కల్పించుట విషయంలో సహయం చేస్తా అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమదల శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ యనమదల సుదర్శనరావు,తుమ్మల వీరయ్య,వడ్లమూడి జానకి రామ్ మూర్తి ,చల్లగుల్ల పాండు ,చల్లగుళ్ల సాంబశివరావు,చల్లగుల్ల గణేష్,చల్లగుల్ల కార్తీక్ ,పల్లెపాము వంశీ,బెజవాడ శివయ్య, సోదిమెల్ల శేషు, మహేష్ ,వెంకటేశ్వరరావు ,భాస్కర్, మరియా దాస్,మెరుగు కార్తీక్, నేతల ప్రసాద్(డాన్) పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దాసరి



**పెడన సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**దార్శనికత ధార్మికత భారతీయతకు రూపం ప్రధాని నరేంద్ర మోదీ అని జనసేన పార్టీ సెంట్రల్ కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ అన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ ప్రతి పౌరుడి హృదయంలో భారతీయతను బలంగా నాటుతూ స్వదేశీ స్వయం సమృద్ధి నినాదాలను ముందుకు తీసుకువెళున్న నాయకుడు. మేడిన్ ఇండియా మేకిన్ ఇండియా నినాదంతో రక్షణ రంగంలో స్వావలంభన సాధించిన మోదీ నాయకత్వ పటిమ భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. పదేళ్ల పాలనలో ఇంటా బయటా ఆయన సాధించిన విజయాలు కోకొల్లలు అన్నారు. వికసిత్ భారత్ విక్షిత్ భారత్ 2047 సంకల్ప దీక్ష బూని రెండు విడతల పాలనలో దేశాన్ని 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనది. ఎన్డీఏ 3.0 పాలనలో 3వ ఆర్థిక శక్తిగా భారతదేశ పతాకను సగర్వంగా నిలపాలన్న మోదీ జీ ఆకాంక్షలు నెరవేరాలి అని ఆకాంక్షించారు. 2047 నాటికి భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నాము 75వ పడిలో అడుగిడుతున్న మోదీ జీ సంకల్పం సిద్ధించాలని ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు నిండు నూరేళ్ల ఆయుష్షు ప్రసాదించాలని దాసరి అన్నారు. పెడన నియోజకవర్గ జనసేన పార్టీ పక్షాన ప్రధానమంత్రికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# డీజీల్ ట్యాంకర్ దగ్ధం.. రహదారిపై నిలిచిన ట్రాఫిక్

**కడప, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రమాదవశాత్తు డీజీల్ ట్యాంకర్ దగ్ధమైంది. ఈ ఘటన వైఎస్సార్ జిల్లాలోని సిద్ధవటం మండలం మాధవరం వద్ద రహదారిపై జరిగింది. కడప నుంచి తిరుపతి వైపునకు పది టైర్ల డీజీల్ ట్యాంకర్ లోడుతో వెళ్తోంది. ఈ క్రమంలో డ్రైవర్ ట్యాంకర్‌ను మాధవరం వద్ద రహదారి పక్కన ఆపాడు. కొంతసేపటికే ఒక్కసారి డీజిల్ ట్యాంకర్ లోనుంచి మంటలు చెలరేగి.. లారీ మొత్తం వ్యాపించాయి. డీజిల్ ట్యాంకర్ కావడం, సమీపంలో గ్యాస్ గోదాం ఉండటంతో స్థానికులు ఎవరు సాహసించి ముందుకు వెళ్లలేదు.

## గుడివాడలో ఒక్కరోజే 1273 కేసులు పరిష్కారం.. రూ॥ 2,38,44,916/- పరిహారం..

**గుడివాడ : సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం.. స్థానిక కోర్టు కాంపౌండ్ నందు మండల న్యాయ సేవాధికార కమిటీ, గుడివాడ వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్



అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ లోక్ అదాలత్ కోసం మొత్తం నాలుగు బెంచ్‌లను ఏర్పాటు చేసి.. మొత్తం 1273 (అక్షరాల పన్నెండు వందల డెబ్భై మూడు) కేసులను పరిష్కరించి రూ. 2, 38, 44, 916 /- (అక్షరాల రెండు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల నలభై నాలుగు వేల తొమ్మిది వందల పదహారు రూపాయలు) ను కక్షిదారులకు అందజేయడం జరిగింది. 1. సివిల్ కేసులు -21-55,00,000.00 2. కిమినల్ కేసులు -1248-1,81,34,916.00 3. ఇతరత్రా కేసులు-4-2,10,000.00 మొత్తం 1273 -2,38,44,916.00 ఈ లోక్ అదాలత్ నందు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి శ్రీ బి. లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీమతి ఎం. సుధారాణి, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి పి. గాయత్రి గార్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందులకు గాను.. ఇన్సురెన్సు కంపెనీ వారికి, పోలీసు సిబ్బందికి, బ్యాంకు అధికారులకు మరియు కక్షిదారులకు ప్రతి ఒక్కరికి ఛైర్మన్ మరియు పదకొండవ అదనపు న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు బజార్లో వినాయకుడు లడ్డూలుకు వేలం పాటలు

**రావులపాలెం, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**రావులపాలెం స్థానిక రైతు బజార్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి, రైతు బజార్లో వినాయక చవితి వేడుకలు సందర్భంగా దాతలు అందించిన రెండు లడ్డులకు సోమవారం రైతు బజార్ ఎస్టేట్ అధికారి గోకరకాండ సుబ్బారావు ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు,ఈ లడ్డూలను దక్కించుకోనేందుకు రైతులతో పాటు స్థానికులు వినియోగదారులు కూడా పోటీపడ్డారు, ఒక్క రూపాయితో ప్రారంభమైన ఐదు కేజీలు లడ్డును ఆకన ఏసు అనే రైతు రూ 3600 రూపాయలకు పాట దక్కించుకోగా రెండు కేజీలు లడ్డును కర్రీ నాగేంద్ర రూ1700కు పాట దక్కించుకున్నారు వేలంపాటలో పాట దక్కించుకున్న రైతులకు ఈ సంవత్సరం అంతా వ్యాపారం అభివృద్ధి చెందుతుందని ఇక్కడ రైతులు విశ్వాసం, పాట దక్కించుకున్న రైతులకు లడ్డూలను ఎస్టేట్ అధికారి గోకరకొండ సుబ్బారావు చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు..

## నమ్మకమైన వస్తువులు అందించడమే సత్యా షోరూం ప్రత్యేకత

### సత్య గృహోపకరణాలు షోరూం ప్రారంభం

### అందుబాటు ధరల్లో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువు



**కాకినాడ సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** సత్య ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ వారి గృహోపకరణాలు షోరూం స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలో ఎండీ జీఎం జాన్సన్ ఆన్ స్రీయా,జనరల్ మేనేజర్ సెంథిల్



కుమార్,ఆనంద్ కుమార్ (డిజిఎం)లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యా అనగా సంతోషమని కస్టమర్లకు నాణ్యమైన వస్తువు సరసమైన ధరలకు అందించి కస్టమర్లకు సంతోషాన్ని,నమ్మకాన్ని అందించడం సత్యా సొంతమని వారన్నారు. అనంతరం ప్రోడక్టు హెడ్ భరత్ మాట్లాడు తూ 34వ షోరూంను కాకినాడలో ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 280 షోరూములు ఉన్నాయని,రాష్ట్రంలో 34 షో రూమ్లు ఉన్నాయన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన అన్ని రకాల ఎలక్ట్రికల్ , , ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. రూ. 30 వేలు పైబడి కొనుగోలు చేసిన వారికి బంగారు కాయిన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి ఆలయంలో వేద వ్యాస్ పూజలు



**పెడన సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా పెడన మండలం లంకలకలవగుంట గ్రామంలోని అంకమ్మ తల్లి ఆలయంలో బూరగడ్డ వేదవ్యాస్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వదలాదిమందికి ఈ సందర్భంగా అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాస్ ను ఆలయం లో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుడిసేవ శ్రీనివాసరావు కూటమి నాయకులు మాజీ సర్పంచ్ గుడిసేవ నవీన్ లింగం గణేష్ గుడిసేవ సాయికిరణ్ కొట్టే బాబి కొట్టే వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ ఉన్నతి, చైతన్య వంతమైన సమాజం కోసం "అఖిల భారత యాదవ మహా సంఘం"

**గుంటూరు,సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**: అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం గుంటూరులోని నాగార్జున గ్రాండ్ ఇన్ లో నిర్వహించబడింది జాతీయ అఖిల భారత యాదవ మహా సంఘం యొక్క అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి యాదవుల యొక్క చైతన్యమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్, బొడ్డు రమేష్ యాదవ్ లను వారి కమిటీని అభినందించారు. శ్రీశైలం మహా క్షేత్రంలోని యాదవ నిత్యాన్నదాన సత్రంలో ఆంధ్రప్రదేశ్లోని యాదవ సోదరులందరూ ప్రత్యేకమైన దృష్టితో జరుగుతున్న విషయాలన్నీ గమనిస్తున్నారని భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉన్నటువంటి శ్రీశైలం సత్రం విషయంలో ఆంధ్రప్రదేశ్లోని అన్ని యాదవ్ సంఘాల యొక్క సమ్మేళనం ను నిర్వహించుటకు నవంబర్ నెల రెండవ ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు. ఎంతో ప్రఖ్యాతిగాంచిన శ్రీశైలం మహా క్షేత్రంలో యాదవ అన్నదాన సత్రం రోజుకు 1000 మందికి పైగా ఉచితంగా అన్నదానాన్ని చేస్తున్నదని యాదవ యాదవేతరుల యొక్క ఆర్థిక హార్థిక సహకారంతో ముందుకు సాగుతున్నదని ఆయన తెలియజేశారు.. రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ యాదవ సంఘాల ప్రముఖుల అందరి చేత సుమారు 500 మంది ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తామని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి యాదవ శ్రేయోభిలాషులను ఆహ్వానించి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి యాదవుల ఉన్నతి కోసం చైతన్యవంతమైనటువంటి భవిష్యత్తు కోసం అఖిలభారత యాదవ మహా సంఘం తమదైన శైలిలో ముందుకు వెళుతున్నదని కూడా బుసగాని లక్ష్మయ్య తెలిపారు. గుంటూరు నగరంలో జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి సమావేశానికి జాతీయ క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా ఉన్న పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అఖిల భారత యాదవ మహా సంఘం కార్యకలాపాలను ఇంకా ముందుకు తీసుకుపోయే బాధ్యతను నూతన యాదవ యువజన విభాగ అధ్యక్షుడు కాళీ యాదవ్ కు అప్పగించారు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కాళీ యాదవ్ అన్ని జిల్లాల్లో యువజన విభాగాలకు కమిటీలను నియమించాల్సినటువంటి బాధ్యత తీసుకోవాలని అందుకు అందరూ తప్పకుండా సహకరించాలని తెలియపరిచారు.. ఇప్పటివరకు గుంటూరు జిల్లా సంఘ అధ్యక్షులుగా ఉన్నటువంటి పెద్ది బోయిన బాలయ్య యాదవ్ ను రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా ప్రమోషన్ ఇచ్చినారని ఆయన స్థానంలో ఆసియాలోనే అతిపెద్దదైన గుంటూరు మిర్చి యార్డు డైరెక్టర్ గా పనిచేసిన తాళ్ల నాగరాజు యాదవును నియమించినమని గుంటూరు నగర యువజన విభాగం అధ్యక్షుడిగా శేఖర్ యాదవును



అపాయింట్ చేయడం జరిగిందని సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్ తెలియపరిచారు... ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర కమిటీ సెక్రటరీ జనరల్ గా ఉన్న బొడ్డు రమేష్ యాదవ్ సంఘ పటిష్టత కోసం తీసుకోవాల్సిన కార్యక్రమాల గురించి ఆహుతులను చైతన్య పరుస్తూ మాట్లాడారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాదేవి గంగయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలలా ఉన్నటువంటి అఖిల భారత యాదవ మహా సంఘం కార్యకర్తలు అందరూ కూడా రానున్న రోజులలో సంఘ పటిష్టత కోసం సంఘీయుల ఉన్నతి కోసం గతంలో కంటే ఎక్కువగా పాటుపడాలని పిలుపునిచ్చారు.. జాతీయ సెక్రెటరీ జనరల్ గా ఉన్న మద్దుల వెంకట కోటయ్య యాదవ్ మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా యాదవుల పురోభివృద్ధి కోసం పాటుపడుతున్నటువంటి తనలాంటి వారందరూ కూడా యువకులు ముందుకు రావడానికి ఆహ్వానిస్తున్నారని వేలాది కిలోమీటర్లు ప్రయాణం చేసి అవసరం ఉన్న ప్రతి దగ్గరికి వెళ్లి యాదవులకు అండగా నిలబడినటువంటి చరిత్ర తమకు ఉందని అఖిల భారతి యాదవ మహా సంఘం తప్పకుండా వివిధ రాష్ట్రాలకు విస్తరింపజేసి యాదవ సామాజిక వర్గానికి సేవలందిస్తామని తెలియపరిచారు. అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కాళీ యాదవ్ మాట్లాడుతూ యాదవుల్లో చైతన్యం నింపి రాజకీయ యవనికలో తగు ప్రాధాన్యత పొందేందుకు యాదవ్ సామాజిక వర్గీయులు అందరూ కూడా కృషి చేయాలని యువజన విభాగాన్ని రాష్ట్రస్థాయిలో బలోపేతం చేసే బాధ్యత తనపై ఉన్నదని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తిరిగి యువకులను చైతన్యపరిచే కార్యక్రమాన్ని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు త్వరలో చేపడుతానని ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శి మాజీ మండల అధ్యక్షుడు శ్రీ కాటమరాజు దేవాలయ కమిటీ చైర్మన్ గా ఉన్న పల్లెబోయిన వెంకటరాజు యాదవ్ మాట్లాడుతూ యాదవులందరూ కూడా జీవితంలో ఒక్కసారి అయినా ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి కాటమరాజు ఆలయాన్ని సందర్శించుకోవాలని యాదవులకున్న ఏకైక ప్రఖ్యాత కాటమరాజు స్వామి దేవాలయం పేరెన్నిక కలిగిందని కావున యాదవులందరూ కూడా ఎంతో చైతన్యవంతంగా ఉండి సంఘ పటిష్టతతో పాటు కాటంరాజు ఆలయ అభివృద్ధి కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని శ్రీశైలం యాదవ్ అన్న సత్రం విషయంలో నిజాయితీపరులైనటువంటి యాదవులందరూ కూడా అండగా నిలవాలని జరుగుతున్నటువంటి పరిణామాలను గమనించాలని నవంబర్ రెండవ ఆదివారంలో జరుగుతున్నటువంటి సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి యాదవ సోదరులందరూ కూడా ఎక్కువ సంఖ్యలో హాజరుకావాలని రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని యాదవ సంఘం వారు ఈ సమావేశంలో పాల్గొనాల్సినటువంటి బాధ్యత ఉందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి యాదవ ప్రముఖులలో మన్నే పోతురాజు యాదవ్ రాష్ట్ర ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్న కార్యదర్శి ముని రాజా యాదవ్ తిరుపతి రామ్మోహన్ యాదవ్ ముని యాదవ్, శ్రీకాళహస్తి నుంచి వచ్చిన రాష్ట్ర యువజన విభాగం నాయకులు పవన్ కుమార్ యాదవ్ కడప నుంచి వచ్చిన ఓబులేష్ యాదవ్ రెడ్డి యాదవ్ గోరంట్ల నుంచి వచ్చిన గోరంట్ల యాదవ యూత్ సభ్యులు తాళ్ల నాగరాజు యూత్ సభ్యులు శేఖర్ మిత్రమండలి ఉప్పుటూరి పేరయ్య అభిమాన సంఘం సభ్యులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అభిమాన సంఘ సభ్యులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన యాదవ యువత పాల్గొన్నారు

## రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ - దోమతెరల పంపిణీ



**గుడివాడ: సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ రోటరీ క్లబ్ ఈరోజు నందివాడ గ్రామంలోని ఎస్టీ మరియు ఎస్సీ కాలనీలలో సుమారు 300 దోమతెరలను పంపిణీ చేయడం జరిగింది. తొలుత ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము తో ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఇది చాలా వినూత్న ఆలోచనని, ఇది అత్యంత అవసరమైన ఉపకరణమని, మంచి ఆలోచనలతో ఎన్నో సేవలను చేస్తున్నటువంటి రోటరీ సభ్యులు అభినందనీయులని వ్యాఖ్యానించారు. మీ సేవలు ఐ లవ్ గుడివాడ కార్యక్రమానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఇకముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలతో గుడివాడను సుందరీకరించు కుందామని తెలియజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ వరద కారణంగా నీట మునిగిన ఇళ్ళు, డ్రైన్లలో పూర్తిగా వరద నీరు పోక, నిల్వ ఉండటం వలన దోమలు పెరిగి అక్కడి ప్రజలు దోమకాటుకు గురవడం గమనించి, గుడివాడ రోటరీ క్లబ్ సభ్యులుగా మేము సామాజిక బాధ్యతగా భావించి వరద బాధిత కుటుంబాలకు దోమతెరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రోటరీ క్లబ్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ బి.శంకర్రావు మాట్లాడుతూ దోమ కాటు వలన కలిగే డెంగ్యూ, మలేరియా వంటి అనారోగ్య సమస్యల నుండి ఈ దోమతెరలు వాడటంతో తప్పించుకోవచ్చునని తెలిపారు. సభ్యుడు ఎన్.వై.మాధవ్ కుమార్ మాట్లాడుతూ వరద సమయంలో గుడివాడ రోటరీ క్లబ్ సుమారు 2000 భోజనం ప్యాకెట్లను బాధితులకు పంపిణీ చేయడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, పూర్వ అధ్యక్షులు ఎ.సుబ్రహ్మణ్యేశ్వర రావు, వి.రామకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, సభ్యులు ఎ.జె.ప్రసాద్, ఎం.చినకుమారి, ఎ.ఎస్.వి.ఎన్.మారుతి కుమార్, వై.ఫిలిప్, బి.జ్యోతీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ పర్వదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము..

### ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..



**గుడివాడ: సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** ముస్లింలకు పవిత్రమైన మిలాద్ ఉన్ నబీ వేడుకలు గుడివాడ పట్టణంలో ఘనంగా జరుగుతున్నాయి. బంటుమిల్లి రోడ్డులోని షాహీ మసీదులో జరుగుతున్న వేడుకల్లో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే రాము సోమవారం ఉదయం పాల్గొన్నారు. తొలుత ముస్లిం సంప్రదాయం ప్రకారం మైనార్టీ పెద్దలు ఎమ్మెల్యే రాముకు స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే రాము 'మిలాద్ ఉన్ నబీ' ప్రార్థనల్లో పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని ముస్లిం సోదరులకు పవిత్రమైన 'మిలాద్ ఉన్ నబీ' పర్వదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా ముస్లిం సోదరులందరూ ఎంతో సంతోషంగా వేడుకలు నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. అల్లా దేవం కరుణ, కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మత గురువులు మెహబూబ్ బేగ్, మసీదు కమిటీ సభ్యులు గాంధీ, రషీద్ బెగ్, ఖాజా, మొహిద్దిన్, షరీఫ్, సలీం, కరిముల్ల, మోబీన్, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మైనార్టీ పెద్దలు షేక్ ఇబ్రహీం , షేక్ సర్కార్ , సయ్యద్ జాబిన్,'మిలాద్ ఉన్ నబీ'కమిటీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, షేక్ ముజాహిద్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పెద్దు శ్రీకాంత్, మైనార్టీ నాయకులు సర్దార్ బేగ్, పెద్ద సంఖ్యలో ముస్లిం యువత, మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తిరుపతిరాజుకు తీవ్ర గాయాలు.

### ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం



**కంచికచర్ల సెప్టెంబర్ 16 వార్త ప్రభ ప్రతినిధి** కంచికచర్ల పట్టణ శివారు పరిటాల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కంచికచర్ల గ్రామానికి చెందిన ఉప్పుతల్ల తిరుపతిరాజు (30) కంచికచర్ల గ్రామం నుండి ఇబ్రహీంపట్నం తన విధులను నిర్వహించుటకు వెళ్తుండగా పరిటాల సమీపంలో తన ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డ తిరుపతి రాజు ఈ ఘటనపై సమాచారాన్ని అందుకున్న కంచికచర్ల ఎస్సై బి రాజు, మరియు స్థానికులు 108 కి సమాచారం అందించడంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం విజయవాడ ట్రస్ట్ హాస్పటల్ కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి రాజు తెలిపారు.

## ముగిసిన శ్రీ బాల గణపతి భక్త బృందం ఉత్సవాలు

**కాకినాడ సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ బాల గణపతి భక్త బృందంఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గట్టి



సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. కాకినాడ భానుగుడి సెంటర్లో శ్రీ బాల గణపతి భక్త బృందం వారు ఏర్పాటు చేసిన గణపతి మండపంలో 9రోజు పూజలు, భజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగాయనిఈరోజు సోమవారం సుమారు 3వేల మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు. భాను గుడి సెంటర్లో వినాయకునికి ఎంతో ప్రసిద్ధి, ప్రాముఖ్యత ఉంది అని అన్నారు. పూర్తి సహాయ సహకారాలు అందించిన వారికి మాఉత్సవ కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల చక్రారావు, జనసేన చినబాబు (సీనియర్ జర్నలిస్టు), చింతపల్లి నగేష్, సురేష్,గూటాల బాబ్జి,ఇంటి సురేష్,ఉంగరాల దుర్గారావు, శ్రీ పాల్ జైన్,ఎన్ .వీరబాబు,శ్రీరామ్ మెడికల్ అధినేత నాగబాబుయం.వి.దీపక్,ఆకుల నాగేశ్వరావు,గాజుల అమ్మి రాజు,సీతారామ కృష్ణంరాజు,బి. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నూతన కార్యవర్గం ఎన్నిక



**ఆగిరిపల్లి, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ)** ఆగిరిపల్లి టౌన్ సిపిఎం పార్టీ శాఖ నూతన కార్యవర్గ సభ్యులను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రాజు నేతృత్వంలో జరిగిన ఎన్నికలలో ఆగిరిపల్లి టౌన్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా షేక్ జహంగీర్ భాష, సహాయ కార్యదర్శిగా నైనవరపు ఉళక్కయ్య, సభ్యులుగా ఎం రాజారావు, ఎన్ కోటేశ్వరరావు, జలసూత్రం గోపాలరావు, ఎన్ శ్రీనివాసరావు, జలసూత్రం వెంకటేశ్వరరావు, రవిలు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులు సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి సిహెచ్ శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో ఆ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా ను తిరిగి ప్రారంభించారు. అనివార్య కారణాలవల్ల పంచాయతీ పాలకులు గ్రామంలో మంచినీటి సరఫరా నిలిపివేశారు. గొడవలు సద్దుమనగటంతో మంచినీటి సరఫరా ప్రక్రియ ను కొనసాగించారు. **-వార్తా ప్రభ ప్రతినిధి-జి.కొండూరు**



ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలంలోని ఆత్కూరు గ్రామంలో బుడమేరు వరద ముంపు గుర్రై పూర్తిగా ఎండిపోయిన పత్తి చెట్లు. ఎండిపోయిన పత్తి చెట్లను కూకట్ వేళ్లతో సహా పీకేసిన రైతు. **-వార్తా ప్రభా ప్రతినిధి-జి.కొండూరు**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188